విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 23, జూన్ 2024

కేంద్ర బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ : కేంద్ర బడ్జెట్ 2024-25 సన్నాహక సమావేశాలు శనివారం న్యూఢిల్లీలోని భారత మండపంలో ప్రారంభమయ్యాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ప్రారంభమైన కేంద్ర బడ్జెట్ సన్నాహక సమావేశాలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఫిబ్రవరిలో ప్రవేశపెట్టగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్నారు. ఈ సన్నాహక సమావేశాల్లో బడ్జెట్ రూపకల్పనపై హాజరైన వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో స్టాండింగ్ కమిటీ సిఫారసులపై నిర్మలా సీతారామన్ చర్చించారు.

డయేరియాతో ఏ ఒక్కరూ బాధపడరాదు

-: కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి
-: క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి...
-: కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లాలో డయేరియాతో ఏ ఒక్కరూ బాధపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డయేరియాపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు డయేరియా ప్రభావం, ముందస్తు జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై స్టాప్ డయేరియా క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. పిల్లలకు డయేరియా సోకకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్‌లు నీటి పరిశుభ్రత, నీటి కాలుష్యం, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి డయేరియా కేసులు అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. డయేరియాని అరికట్టేందుకు జిల్లాస్థాయిలో మున్సిపల్ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈవో, డీఎంహెచ్ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిసిహెచ్ఎస్, ఇతర జిల్లా అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మెడికల్ అధికారులు అందరూ అనునిత్యం అప్రమత్తంగా ఉండి దయారియా కేసులు, నీటి కాలుష్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మెడికల్ అధికారులకు దయారియాపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డిఐఓని ఆదేశించారు. పీహెచ్సీలు, సిహెచ్సిలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్ల స్టాక్ అందుబాటులో ఉంచేలా చెక్ చేయాలన్నారు. డయారియాని అరికట్టేందుకు దశలవారీగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులపై మూత వేసేలా చూడాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జాతరలు, పెద్ద సంఖ్యలో సమావేశాలు నిర్వహించే స్థలాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పన చూసుకోవాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలలని మెడికల్ అధికారులకు సూచించారు. ప్రతిఒక్కరూ వేడి నీటిని కాచి తాగే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డీపీఓ ప్రభాకర్‌రావు, డీఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పీవిఎస్ఎన్ మూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డిఐఓ యుగంధర్, నాగరాజరావు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థులు జేఎన్‌టీయూ పట్టుకొమ్మలు

యూపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఆచార్య వై.వెంకట రామి రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: జేఎన్టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలకు పూర్వ విద్యార్థులు పట్టుకొమ్మ లాంటి వారని యూపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఆచార్య వై. వెంకట రామిరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, ఇంజనీ రింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.వి సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం 1994-98లో సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులతో కలసి ఎన్టీఆర్ ఆడిటోరియంలో సమ్మేళన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పూర్వ విద్యార్థుల సలహాలు సూచనలు అసోసియేషన్ బలోపేతానికి దోహదపడతాయన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ మాట్లాడుతూ.. కళాశాల విజ్ఞానం, పరిశోధన, జీవిత పాఠాలును నేర్పి ఉన్నత శిఖరాలను అధిరోహించగలిగే వికాసాన్ని అందించింది అన్నారు. జేఎన్టీయూఏ విద్యార్థులు వివిధ దేశాలలో సేవలను అందిస్తూ విశ్వ విద్యాలయ కీర్తిని ఇనుమడింప చేస్తున్నారని అన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య ఎస్వి సత్యనారాయణ మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల మేధో సంపత్తి, ఉపాధి కల్పన, కళాశాల అభ్యున్నతకు చేయూత, నైపుణ్య శిక్షణకు, నూతన సాంకేతిక విజ్ఞాన ఆలోచనలు అమలు, పరిశోధాత్మక అధ్యయన అంశాలను అందించి ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రగతికి బాటలు వేయాలన్నారు.

కార్యక్రమంలో 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్యూమిని డైరెక్టర్ ఆచార్య పి.సుజాత, సి.శోభ బిందు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ.అరుణ కాంతి, ఆచార్య యస్. కృష్ణయ్య, ఆచార్య హెచ్. సుదర్శన్‌రావు, డాక్టర్ జి.మమత, డాక్టర్ కే.యఫ్. భారతి, డా.శ్రీమతి అజిత, డాక్టర్ కళ్యాణి రాధా, మాజీ ఆచార్యులు వి.శంకర్, పి.డి.ఆచార్య బి.దిలీప్, పూర్వ విద్యార్థులు మల్లికారెడ్డి, మనీష్ పంపత్వార్, (డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్షియల్ ప్లానింగ్), సాయికిరణ్ (సీనియర్ డైరెక్టర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబిలిటీ సొల్యూషన్స్) పాల్గొన్నారు.

పావని పాలిట కాలయముడు తండ్రే..

- పావని కూడా నాకు పుట్టలేదనిపిస్తుంది,,,
- నా భార్య ఆధిపత్యాన్ని సహించలేకపోయా,,,
- పోలీస్ విచారణలో పావని తండ్రి గణేష్ ...

పావని మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-శింగనమల : నార్పల మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఆరేళ్ల పసిపాప పావనీని హత్య చేసి, నార్పల బస్టాండ్ సమీపంలోని బావిలో పడేసిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది, ఏకంగా ఎస్పీ గౌతమి శాలి మండల కేంద్రమైన నార్పలకు వచ్చి దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించారు, పసిపాప పావనిని హత్య చేసింది ఆ అమ్మాయి తండ్రి గణేష్ గా పోలీస్ విచారణలో వెల్లడైంది. దీంతో గణేష్ ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అనేక విషయాలు వెలుగు చూశాయి,చిన్నారి పావని తనకు పుట్టలేదని, తన భార్య వివాహేతర సంబంధంతో ఈ చిన్నారికి జన్మనిచ్చినట్లు గణేష్ అనుమానం వ్యక్తం చేశాడు. రోజురోజుకు అనుమానం పెను భూతమై ముక్కుపచ్చలారని పసిపాప పావనిని హత్య చేసినట్లు తెలుస్తోంది.. తన భార్యకు ఇతరులతో వివాహేతర సంబంధం ఉందని గణేష్ పోలీస్ విచారణ లో తెలిపాడు. అదిగాక స్కూల్లో చేర్పించే దగ్గర నుండి, ప్రతి విషయంలోనూ తన భార్య పెత్తనాన్ని సహించలేకపోయానని, గణేష్ వివరించాడని, ఇతనిపై హత్యా యత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేజీబీవీల్లో మౌలిక వసతులు కల్పించాలి : ఆర్డీఓ రాణి సుస్మిత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం డివిజన్ లోని కెజిబివి పాఠశాలల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆర్డీఓ రాణి సుస్మిత ఆదేశించారు . శనివారం కళ్యాణదుర్గం మండల కేంద్రంలోని కేజీబీవీ వసతి గృహాన్ని ఆర్డీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహంలో మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వాటర్ ట్యాప్ లు, కాంపౌండ్ వాల్ మొదలైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని సంభందిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్లోని స్టోర్ రూమ్, కిచెన్ సెక్షన్, గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్, కళ్యాణదుర్గం, ఎంపిడిఓ, హాస్టల్ వార్డన్ పాల్గొన్నారు.

ఉరవకొండలోని ఎడిషన్ పాఠశాలను సీజ్ చేయాలి

- అనుమతులు లేకుండా నిర్వహణ
- మండల విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ వినతి

మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో రికగ్నైజేషన్ లేనటువంటిది ఎడిసన్ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని కోరుతూ శనివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్ రషీద్ మండల విద్యాధికారి రమాదేవికి వినతిపత్రాన్ని అందజేశారు. విద్యార్థి సంఘం నాయకుడు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు యొక్క నిర్లక్ష్యం వల్ల అనుమతులు లేకుండానే పాఠశాలలు నడుస్తున్నాయని అలాగే ఎడిషన్ పాఠశాలకు సంబంధించి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన బస్సు కూడా ఫిట్నెస్ లేదని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించాలని అనుమతులు లేని పాఠశాలను సీజ్ చేయాలని బస్సుల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా కూడా పరిశీలించాలని తెలిపారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నాయకులు సురేష్ సాయి, మారుతి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణి శ్రీ కళ నెరవేరిన వేళ

- సొంత గ్రామంలో జలసిద్ధి కేంద్రం ఏర్పాటు
- బండారు శ్రావణి శ్రీ

సిద్ధరాంపురం గ్రామంలో జలశుద్ధి కేంద్రం ఏర్పాటు..

విశాలాంధ్ర-శింగనమల : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వంత గ్రామం సిద్ధరాంపురంలో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉన్నందున ప్రమాణ స్వీకారం స్వీకారానంతరం గ్రామంలో జనసిద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుకున్నది. శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి నీటి కేంద్రం ప్రారంభం శింగనమల నియోజకవర్గము బుక్కరాయసముద్రం మండలం సిద్దరాంపురం గ్రామంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన విధ్వంసక పరిపాలనలో కడకు నీటిని అందించే మంచినీటి శుద్ధి కేంద్రాన్ని నిర్వీర్యం చేశారు. టీడీపీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మరమ్మతులు చేపట్టి, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం సందర్భంగా బుక్కరాయసముద్రం మండలం, సిద్దరాంపురం గ్రామంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి మంచినీటి శుద్ధి కేంద్రంను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పసపల హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జలశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దరాంపురం పంచాయతీ సెక్రటరీ రవీంద్రా రెడ్డి, మహిళా కానిస్టేబుల్ రాజకుమారి, గ్రామ ప్రజలు, టీడీపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

బాలుడికి పాము కాటు.. కనిపించని లక్షణాలు

- సాధారణ లక్షణాల కంటే భిన్నమైన సమస్యలు - సరైన చికిత్సతో కాపాడిన పిల్లల వైద్యుడు డాక్టర్ మహేష్

విశాలాంధ్ర-అనంతపురం: సాధారణంగా పాము కాటు వేస్తే నోటి వెంట నురగలు రావడం, నరాలకు సంబంధించిన సమస్యలు బయటపడటం లాంటివి ఉంటాయి. కానీ, ఇలాంటి లక్షణాలేమీ లేకుండా.. మామూలుగా కడుపునొప్పి, వాంతులు మాత్రమే ఉంటే దాన్ని పాము కాటుగా తల్లిదండ్రులే కాదు, సాధారణ వైద్యులు కూడా గుర్తించలేరు. సరిగ్గా ఇలాంటి ఘటనే అనంతపురంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ ఎ. మహేష్ మాట్లాడుతూ 12 ఏళ్ల బాలుడు ఊపిరి సరిగా అందని పరిస్థితిలో అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికి అతడి ఆక్సిజన్ శాచ్యురేషన్ కేవలం 66% మాత్రమే ఉంది. చెస్ట్ ఎక్స్‌రే తీసి చూస్తే, న్యుమోనియా లక్షణాల లాంటివి కొన్ని కనిపించాయి అన్నారు. ఒక రోజు ముందువరకు బాబుకు ఎలాంటి ఇబ్బందీ లేకపోవడంతో న్యుమోనియాలో కనిపించే జ్వరం, దగ్గు, జలుబు లాంటివి ఒక్కటి కూడా లేవు. కానీ ఆక్సిజన్ శాచ్యురేషన్ బాగా తక్కువగా ఉండటంతో ముందుగా వెంటిలేటర్ అమర్చి, చికిత్స మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఆ తర్వాత అసలు ఏం జరిగిందని ఆరా తీశాం. ముందుగా అర్ధరాత్రి 2 గంటల సమయంలో బాబుకు తీవ్రంగా కడుపునొప్పి వచ్చింది. ఆ తర్వాత వాంతులు కావడం మొదలుపెట్టాయి. తెల్లవారు జామున గంటల సమయంలో గొంతు కూడా నొప్పి అనిపించడంతో వారి తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న ఒక ఆస్పత్రికి తీసుకెళ్లారు. లక్షణాలు చూసిన అక్కడి వైద్యులు పేగుల్లో ఏదో సమస్య అయి ఉంటుందని భావించి, అందుకు సంబంధించిన మందులు ఇచ్చారు. తర్వాత కొన్ని గంటల పాటు బాగానే ఉన్న బాబుకు ఆ తర్వాత ఊపిరి అందని పరిస్థితి ఏర్పడింది. దాంతో వెంటనే వారు కిమ్స్ సవీరా ఆస్పత్రికి తీసుకొని రావడం జరిగింది అన్నారు . ఈ లక్షణాలన్నీ చూస్తే తప్పనిసరిగా బాబును పాము కాటేసి ఉంటుందన్న నిర్ధారణకు వచ్చామన్నారు. సాధారణంగా పాము కాటు వేస్తే నోటివెంట నురగలు రావడం, నరాలు చచ్చుబడిపోవడం లాంటి కొన్ని లక్షణాలు ఉంటాయి. కానీ, కొన్నిరకాల పాములు కాటు వేస్తే మాత్రం ఇలా ఉండకపోగా.. వేరే లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. పాము కాటు అని నిర్ధారణ కావడంతో బాబుకు ముందుగా పాము విషానికి విరుగుడు అయిన ఏఎస్‌వీ (యాంటీ స్నేక్ వీనం) ఇంజెక్షన్లు ఇచ్చి, దాంతోపాటు కాల్షియం కూడా ఇవ్వడంతో రెండు రోజుల తర్వాత బాబు పూర్తిగా నయమైందన్నారు. అతడి ఆక్సిజన్ శాచ్యురేషన్ కూడా సాధారణ స్థాయికి రావడంతో వెంటిలేటర్ తొలగించి, రెండు రోజుల్లోనే డిశ్చార్జి చేయడం జరిగిందన్నారు.

ఎన్‌హెచ్‌ఏ చట్టం ప్రకారం బోడిగానిదొడ్డి గ్రామస్తులకు నష్టపరిహారం చెల్లించాలి

- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ..

విశాలాంధ్ర-అనంతపురం: జాతీయ రహదారి 544-డికి సంబంధించి ఎన్.హెచ్.ఏ.ఐ చట్టం ప్రకారం బోడిగానిదొడ్డి గ్రామస్తులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ రహదారి 544-డికి సంబంధించి బుక్కరాయసముద్రం మండలం బోడిగానిదొడ్డి గ్రామంలో భూ నష్టపరిహారం పంపిణీపై ఆర్బిట్రేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 544-డి జాతీయ రహదారికి సంబంధించి బుక్కరాయసముద్రం మండలం బోడిగానిదొడ్డి గ్రామంలో సర్వేనెంబర్ 112-2లో 0.60 ఎకరాల భూమికి అవార్డు అయ్యాక నష్టపరిహారం అందించలేదని, గ్రామానికి చెందిన పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఈరోజు సమావేశం నిర్వహించామన్నారు. గ్రామానికి చెందిన భూమి, ఇళ్లు కోల్పోయిన పట్టాదారులతో మాట్లాడి వారికి ఏం కావాలో తెలుసుకొని ఎన్.హెచ్.ఏ.ఐ పిడి, ఆర్డీఓ, తహసీల్దార్ లతో చర్చించి ఎన్.హెచ్.ఏ.ఐ చట్ట ప్రకారం వారికి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, అనంతపురం ఆర్డిఓ జి.వెంకటేష్, బుక్కరాయసముద్రం తహసిల్దార్, సింగనమల సబ్ రిజిస్టర్, బోడిగానిదొడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ ప్రోత్సహించేలా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడడం తగదు...

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రశాంతంగా ఉన్న ఉరవకొండ నియోజకవర్గంలో ఫ్యాక్షన్ సంస్కృతిని ప్రోత్సహించే విధంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడడం తగదని ఉరవకొండ నియోజకవర్గ టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు రాయంపల్లి నాగరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెన్న, ఉరవకొండ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, ఆ పార్టీ మండల కార్యదర్శి మోపిడి గోవిందు, ప్యారం కేశవనంద, నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ ఉరవకొండలో టిడిపి నాయకులు వైసీపీ నాయకులపై దాడులు చేస్తున్నారని తాము కూడా ప్రతి దాడులకు దిగుతామని ఎవరికి భయపడేది లేదని బాంబులు, తుపాకులు, కేసులు అనేకం చూసామని రెచ్చగొట్టే విధంగా పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడడం తగదన్నారు. 2019 సంవత్సరంలో వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉరవకొండ పట్టణంలో టిడిపి చెందిన ప్యారం కేశవానంద, కిట్టు, మారెన్న తదితర నాయకులపై విచక్షణ రహితంగా దాడులు చేశారని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి మరియు ఆయన కుమారుడి యొక్క ప్రోత్బలంతోనే ఆరోజు దాడులు జరిగాయని వారు తెలిపారు. దాడులు దౌర్జన్యాలు చేసే సంస్కృతి టీడీపీకి లేదని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత పయ్యావుల కేశవ్‌పై విశ్వేశ్వర రెడ్డి కుమారుడు సోషల్ మీడియాలోనూ బయట కూడా అనేకం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని అయినప్పటికీ కూడా టీడీపీ నాయకులు సమన్వయంతో ఉన్నారని తెలిపారు.

1994లో ఎమ్మెల్యేగా గెలిచిన కేశవ్ ఆ రోజు నుంచి నేటి వరకు కూడా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారని. నియోజకవర్గంలో ఉన్న ఫ్యాక్షన్ సంస్కృతిని కూడా లేకుండా చేశారని తెలిపారు.

స్పీకరును సత్కరించిన ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర-రాప్తాడు : రాష్ట్ర శాసనసభ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకాయల అయ్యన్న పాత్రుడును రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం విజయవాడలో గౌరవపూర్వకంగా కలిసి సత్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధను కలిశారు.

పచ్చదనం అభివృద్ధితోనే పర్యావరణ సమతుల్యం సాధ్యం

- సమగ్ర శిక్ష ఏపీసి వై కోమ్ నిధియా దేవి

విశాలాంధ్ర-అనంతపురం : విరివిగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం అభివృద్ధి చెంది పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త వై కోమ్ నిదియాదేవి అభిప్రాయపడ్డారు. నగరంలోని స్థానిక సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏపీసి ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపీసి మాట్లాడుతూ అనంతపురం లాంటి కరువు జిల్లాలలో విరివిగా మొక్కలు పెంచడమే సమస్యకు పరిష్కారం అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల్లో చెట్ల పెంపకం పట్ల చైతన్యాన్ని ఆసక్తిని పెంపొందించాలన్నారు. నీడనిచ్చి పచ్చదనాన్ని పెంపొందించే మొక్కలతోపాటు పశుపక్షాదులకు ఫలాలను అందించే వృక్షాలను కూడా నాటాలన్నారు. సమగ్ర శిక్ష కార్యాలయ ప్రాంగణంలో శనివారం 50కి పైగా మొక్కలను నాటారు. చింత, వేప, సీతాఫలం, నేరేడు, కానుగ తదితర 50కి పైగా మొక్కలు నాటి వాటికి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీసితోపాటు సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేమకల్లు అంజన్నకు విశేష పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి వారికి శనివారం విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్‌చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర పూజలు నిర్వహించి వెండి కవచం అలంకరణ పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వివేకానంద కాలేజీలో నూతన కోర్సులు సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : కళ్యాణదుర్గం పట్టణంలో స్వామి వివేకానంద కాలేజీలో నూతన కోర్సులు బీబీఏ, బిసిఏ అందు బాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ రామలింగప్ప, శివన్నాలు శనివారం ప్రకటన ద్వారా తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్మీడియట్‌కు బిబిఏ బ్యాచిలర్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్, బీసీఏ బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ నూతన కోర్సులు అందుబాటులో కలవన్నారు. మరిన్ని వివరాల కోసం కాలేజీ ప్రిన్సిపాల్ సంప్రదించగలరని పేర్కొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 23, జూన్ 2024

శెభాష్ ధీరజ్

- జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి
- లెర్న్ ఈజీ అనే ఎడ్యుకేషనల్ యాప్‌ను తయారు చేసిన ధీరజ్‌కు అభినందన
- ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి

విశాలాంధ్ర-గోరంట్ల : ప్రతి విద్యార్థి బాగా కష్టపడి ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి తెలిపారు. అలాగే ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని అప్పుడే క్రమశిక్షణతో కూడిన జీవితం సాగుతుందన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గంధం ధీరజ్ గత 4 నెలల నుండి రోజుకు సుమారు 3 నుండి 4 గంటల సేపు శ్రమించి, రాష్ట్రంలోని తన తోటి విద్యార్థులతో పాటు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారికోసం తాను నేర్చుకున్న కోడింగ్ ద్వారా ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సహాయంతో సాంకేతిక అంశాలను జోడించి ఎంతో ప్రొఫెషనల్‌గా లెర్న్ ఈజీ అనే ఎడ్యుకేషనల్ యాప్‌ను తయారు చేసాడు. ఈ యాప్ గురించి జిల్లా విద్యాశాఖాధికారిణి మీనాక్షి దృష్టికి తీసుకెళ్లడంతో స్వయంగా ఆమె పాఠశాలకు వచ్చి ధీరజ్‌ను ప్రత్యేకంగా యాప్‌ను డీఈఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఒకసారి ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు, ఎలాంటి ఇంటర్నెట్ అవసరం లేకుండానే వాడుకోవచ్చన్నారు. ఈ యాప్ అన్ని తరగతుల విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని సులభంగా నేర్చుకోవడానికి వీలుగా రూపొందించి నట్లు చెప్పారు. ఈ యాప్‌లో ఇంగ్లీష్ గ్రామర్, సైన్స్ (6వ తరగతి నుండి 10వ తరగతి వరకు), జనరల్ నాలెడ్జ్, అర్థమెటిక్, రీజనింగ్‌కి సంబంధించిన అంశాలను ఆసక్తికరంగా, సులభంగా నేర్చుకోవడానికి వీలుగా రూపొందించామని, అలాగే ఇంగ్లీష్‌లో ఉన్న ప్రశ్నలు అర్థం కాకపోతే అక్కడే ఉన్న తెలుగు ఆప్షన్ క్లిక్ చేస్తే తక్షణమే తెలుగులోకి అనువదించ బడుతుందన్నారు, ప్రతి పరీక్షకు చివర్లో స్కోర్ కార్డుతో పాటు సర్టిఫికెట్ కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చనీ తెలిపారు. ఈ యాప్ రూపొందించడానికి సుమారుగా పది లక్షల అక్షరాలతో 15000 లైన్స్ కోడ్ రాయడం విశేషం, అలాగే ధీరజ్ జన్మదినం సందర్భంగా పాఠశాల ఆవరణలో డీఈఓ మీనాక్షి చేతుల మీదుగా మొక్కలు నాటించారు. కార్యక్రమంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం యస్.గోపాల్, ఎంఈఓలు రెడ్డెప్ప, గోపాల్, ఏవో ప్రకాష్ రెడ్డి,గంధం శ్రీధర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సమస్యలు అధిగమించి సిబ్బంది పనిచేశారు

- నిబద్ధత క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సక్సెస్ అయ్యాం..
- ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎన్నో సమస్యలు ఉన్నా సిబ్బంది వాటిని అధిగమించి పనిచేయడం వల్లే అన్నింటా సక్సెస్ కాగలిగామని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఎన్నికల సమయంలో బాగా పనిచేసిన, డిపిఓ సిబ్బంది ,ఎస్బి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏఆర్, బిడి టీం, ఎస్ఓజి డీసీఆర్బి సిబ్బందికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు.నిబద్ధత క్రమశిక్షణతో పని చేస్తే ఎటువంటి సవాళ్లు నైనా అధికమించవచ్చు నని, కొత్త జిల్లా అయినా, సిబ్బంది తమకు అప్పగించిన విధులు సక్రమంగా నిబద్ధతతో నిర్వహించారని అందువల్లే నేడు జిల్లాను రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానంలో నిలపగలిగామన్నారు. ఎన్నికల ముందు జిల్లాలో పర్యటించిన వివిపి లు ,వివిఐపీల కార్యక్రమా లలో, శాంతి భద్రతలు, ఎటువంటి సంఘటనలు తలెత్త కుండా, బాగా సక్సెస్ చేశారని, అదే స్ఫూర్తితో ఎన్నిక లలో కూడా బాగా విధులు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా, జిల్లా పోలీస్ శాఖ యంత్రాంగం పనిచేసిందన్నారు. సమిష్టి కృషితో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించగలిగామన్నారు. డిపిఓ సిబ్బంది పనితీరు ఎస్పీ ప్రశంసించారు.జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ సమిష్టి కృషివల్లే శ్రీ సత్య సాయి జిల్లాకు రాష్ట్రంలోని ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా బాగా పనిచేయాలని ఎస్పీ సూచించారు. భవిష్యత్తులో కూడా బాగా పనిచేసి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ప్రత్యే కంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎస్పీ ప్రోత్సాహంతోనే సిబ్బందిని ఎప్పటికప్పుడు ఎస్పీ ప్రోత్సహిస్తూ విధులలో సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని వారి సహకారంతోనే ఈరోజు మేము జిల్లాలో బాగా పని చేయగలిగామని సిబ్బంది తెలిపారు.మున్ముందు ఎస్పీకి ఆదేశాలను పాటిస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి, విజయ్‌కుమార్ ఏవో సుజాత, సీసీ రాఘవేంద్ర, సూపరింటెండెంట్ సరస్వతి, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్బి సిఐ హర్ష, ఆర్ఐలు రవికుమార్, వలి, ఎస్బి ఎస్ఐ,ప్రదీప్ కుమార్, డీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మనసును కుదట పరిచేదే సంగీతం

విశాలంధ్ర-ధర్మవరం : నా మనసును కుదట పరిచే అమ్మజోల పాట వంటిదే సంగీతం అని సంగీత గాయకురాలు పొల మడ సత్యదీవ అన్నారు. శనివారం పపంచ సంగీత దినోత్సవం ప్రాధాన్యత, సంగీతంలోని పలు విషయాలను సంగీత కళాకారులకు వివరించారు. చతుర్వేదంలోని మూడవదైన సామవేదంలోని ఒక భాగమే సంగీతమని అంటారని తెలిపారు. గీతం అనగా పాడుట సంగీతము అనగా శృతిలయలతో మంచిగా పాడుట అని అర్థం అన్నారు. ప్రతి మనిషికి ఉల్లాసము, ఉత్తేజములతో మనసును ఆహ్లాదపరుస్తూ తన్మయ తత్వాన్ని ఇచ్చే సరిగమపదనిసలను తాను ఎంతో మందికి సంగీత శిక్షణను ఆన్లైన్ ద్వారా ఇస్తూ, రచయిత్రిగా, వీణ వాదినిగా, డాక్టర్ నంది అవార్డు, ఆధ్యాత్మిక రత్న, నేషనల్ సేవారత్న, శ్రీ వాసవి సేవా రత్న అను పురస్కారములను అవార్డులను పొందినట్లు తెలిపారు. రాష్ట్రంలోని జిల్లావ్యాప్తంగా పలు దేవాలయాలను సంగీత కచేరీలు, వాటి ప్రాధాన్యత వివరించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు, తమ పిల్లలకు సంగీతమును నేర్పుతూ భారతీయ సంస్కృతి కళలను విస్తరింప చేయాలని తెలిపారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంతో మంచి సమాజం ఏర్పడుతుంది

సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి

విశాలాంధ్ర-ధర్మవరం: లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోవడం వల్ల మంచి సమాజం ఏర్పడుతుందని మండల న్యాయ విజ్ఞాన సదస్సు చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈనెల 29న జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఈ అదాలత్‌కు పోలీసులు, న్యాయవాదులు, కక్షిదారుల సహాయ సహకారములతోనే విజయవంతం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఇటీవలే కోర్టు పరిధిలో ఉన్నటువంటి పోలింగ్‌స్టేషన్లో గల సీఐ, ఎస్ఐలతో లోక్ అదాలత్ పై అవగాహన చేస్తూ, విజయవంతం చేయుటలో తీసుకోవలసిన సలహాలు, సూచనలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ బ్యాంకు రుణాలు,పెండింగ్లో ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. రాజీ కాదగ్గ సివిల్ అండ్ క్రిమినల్ కేసులు, సారాయి కేసులు, ఎక్సైజ్ కేసులు, తదితర కేసులకు పరిష్కారం లభించబడునని తెలిపారు. అన్ని వర్గాల వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం అని తెలిపారు. రాజీమార్గమే రాజ మార్గమని తెలిపారు.

ఉచిత ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని సిద్ధార్థ థియేటర్ పక్కన ఎల్పీ సర్కిల్లో గల బాలసదనంలో ఉచిత ప్రభుత్వ బాలికల వసతి గృహం నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆశలు సూపరింటెండెంట్ పద్మ రాధిక తెలిపారు. శనివారం వారు మాట్లా డుతూ వసతి గృహంలో తల్లిదండ్రులు లేని ఆడపిల్లలు, తల్లిదండ్రులలో ఒకరు ఉండి, మరొకరు లేని ఆడపిల్లలకు, నిరుపేద కుటుంబాల ఆడపిల్లల కోసం బాలసదనం ఏర్పాటు చేశామని, ప్రభుత్వ ఉత్తర్వులు అధికారుల ఆదేశాను ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. హాస్టల్‌లో ఉచిత విద్యతో పాటు వైద్య, ట్యూషన్ కూడా చెప్పించబడునని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం, ఆటలు, లైబ్రరీ, మెనూ ప్రకారం మంచి భోజనం, వసతి కల్పించబడునని తెలిపారు. అన్ని కులముల వారికి అన్ని మతముల ఆరు సంవత్సరాల నుండి 11 సంవత్సరాల ఆడపిల్లలకు మాత్రమే ప్రవేశం ఉందని, ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువు కూడా చెప్పించబడునని తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను ఈ హాస్టల్లో చేర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7989121174కు గానీ 9490476222 గానీ సంప్రదించాలని తెలిపారు.

ఆర్టీసీ ఆదాయానికి తోడ్పడింది...



విశాలాంధ్ర-ధర్మవరం : చాలా అందంగా ఆర్టీసీ ఆదాయాన్ని అందరి కృషి ఎంతో అవసరమని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రతినెలా ధర్మవరం ఆర్టీసీ డిపోలో అత్యధిక డీజిల్‌ను డ్రైవర్లు ఆదా చేస్తూ, డిపో అభివృద్ధికి తోడ్పడటం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. మేలో అత్యధిక డీజిల్‌ను ఆదా చేసిన డ్రైవర్లలో ఎం.నారాయణ 95 లీటర్లు ఆదా, కేఎంపిఎల్ 5.68, రెండవ స్థానంలో ఏ ముత్యాలప్ప ఆదా చేసిన డీజిల్ 70 లీటర్లు, కే ఎం పి ఎల్ 5.51, ఉదయ ఫేస్లో ఏ. ఏ. నారాయణ, ఆధార్ చేసిన డీజిల్ 64 లీటర్లు. ఏ ఎంపిఎల్ 5.84 కలదని తెలిపారు. ఈ డ్రైవర్లను అందరూ ఆదర్శంగా తీసుకొని ఆర్టీసీ ఆదాయానికి,అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సంజీవపురం క్రాస్, గుట్టురు క్రాస్, పొట్ల మర్రి క్రాస్, పెదపల్లి క్రాస్, మందలపల్లి క్రాస్, కప్పల బండ క్రాస్, తగరకుంట క్రాస్, అదేవిధంగా అనంతపురం, పుట్టపర్తి, కర్నూల్, నంద్యాల, హిందూపురం వెళ్లే మార్గమధ్యంలో వచ్చే క్రాస్లు వద్ద డ్రైవర్లు అతి జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని తెలిపారు. డైవరు మద్యపానం సేవించరాదన్నారు. డ్రైవర్లు తమ సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రతి డ్రైవరు సమయపాలన పాటించినప్పుడే ప్రయాణికు లకు ఆర్టీసీ మీద పూర్తి నమ్మకం కలుగుతుందని తెలిపారు.

నేడు ఉచిత వైద్య చికిత్స శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 100వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాదం వెంకటరమణ, కోశాధికారి డివి వెంకటేశులు (చిట్టి), ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం పార్థసారథి పాల్గొంటున్నారని తెలిపారు. ప్రముఖ డాక్టర్లచే వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సలహాలు నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేస్తామన్నారు. శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బంధనాదం నారాయణస్వామి జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని లక్ష్మీదేవమ్మతో పాటు వీరి కుమారులు బంధనాదం వెంకటరమణ అండ్ బ్రదర్స్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రముఖ డాక్టర్లైన వివేకుల్లయప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సాయి స్వరూప్, డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం, డాక్టర్ డివి జె దీపు వైద్య చికిత్సలందిస్తానారు. పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.

ఏలుకుంట్ల పాఠశాల అభివృద్ధికి విరాళం



విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ గ్రామానికి చెందిన దాతలు కంశల దేవేంద్ర ఆచారి, కుమారి అక్క, తమ్ముడు కలిసి పాఠశాల అభివృద్ధికి 30 వేల రూపాయల నగదును పాఠశాల హెచ్ఎం హనుమంతు రెడ్డికి అందజేశారు. అనంతరం దాతలు మాట్లాడుతూ పాఠశాలలో పలు సబ్జెక్టులకు ఉపాధ్యాయులు సరిపడి లేనందున, విద్యార్థులకు చదువుకు ఇబ్బందులు అవుతుందని తెలుసుకొని తాను ఈ నగదును వితరణ చేసినట్లు తెలిపారు. ఈ నగదుతో గ్రామంలోని చదువుకున్న వారితో చదువును విద్యార్థులకు బోధించి వారికి వేతన రూపంలో ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలోని తాగునీటికి ఇతర అవసరాల నిమిత్తం ఇంకా నాతోపాటు మరికొంతమంది వితరణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తదుపరి దాతలను గ్రామస్తులు హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ ఏఐయూసీ నాయకులు

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలోని సిపిఐ కార్యకర్తలకు, నిరుపేద లకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఏఐటియుసి నాయకులు మధునాయక్, సిపిఐ పట్టణ కార్యదర్శి లియా కత్ పేర్కొన్నారు. శనివారం దాదాపు వంద మందికి పైగా పేదలు కదరిలోని సర్వే నెంబర్ 83లో నిరుపేదలైన తమకు పట్టాలివ్వాలని కోరుకుంటూ 20 రోజుల నుండి గుడిసెలు ఏర్పాటు చేసుకున్నామని, ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్నా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి నాలీ చేసుకుంటూ అద్దె భవనాలలో నివసిస్తూ ఇటు అద్దె చెల్లించలేక తమ పిల్లలను చదివించలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. నిరుపేదలకు న్యాయం జరిగేంతవరకు అవసరమైతే నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రైతు కార్మిక సంఘ నాయకులు గుడాలగొంది రమణ,అదెప్ప బాషా, వినాయత్ మహిళలు పాల్గొన్నారు.

మంత్రికి స్వాగతం పలకడానికి కార్యకర్తలు సిద్ధం ...

ఫ్లెక్సీలతో నిండిపోయిన పెనుకొండ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆదివారం పెనుకొండ నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా రానున్న రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళీ చేనేత శాఖ మంత్రి సవితమ్మకు స్వాగతం పలకటానికి కార్యకర్తలు సిద్ధమయ్యారు పట్టణంలో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు రెపరెపలాడుతున్నాయి. మంత్రి సవితమ్మ బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి ఉదయం 11 గంటలకు కొడికొండ చెక్‌పోస్టు చేరుకుని రోడ్‌షో ద్వారా పెనుకొండ టీడీపీ కార్యాలయానికి చేరుకుంటారు పెనుకొండలో శ్రీ కృష్ణదేవరాయ సర్కిల్ లో ఆమెకు అపూర్వ స్వాగతం పలకడానికి కార్యకర్తలు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలందరికీ మంచి భోజనం ఏర్పాట్లు కూడా మంత్రి ఏర్పాటు చేశారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు, ఎంపీలు



విశాలాంధ్ర-పెనుకొండ : అమరావతిలోని సచివాలయం నందు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిశారు. కలిసిన వారిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, కర్నూలు ఎంపీ పంచలింగాల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వందనాదేవి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కలిశారు. వారు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు.

పీ.ఆర్.ఓ పాత్ర కీలక..

పోలీస్ పీ.ఆర్.ఓ వడ్డే వెంకటేష్‌కు ఎస్పీ అభినందన

విశాలాంధ్ర-పుట్టపర్తి : పోలీసులు-మీడియా మధ్య వారధి గా ఉంటూ పోలీస్ శాఖ తరపున ఎప్పటి కప్పుడు సమాచారం అందించడంలో పీ.ఆర్.ఓల పాత్ర కీలక ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలో పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎస్పీ సత్యసాయి జిల్లా పోలీస్ శాఖ పీ.ఆర్.ఓగా పని చేస్తున్న వడ్డే వెంకటేష్ ఎన్నికల సమయంలో పోలీస్‌శాఖ తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు విలేకరులకు చేరవేస్తూ సమర్థవం తంగా సేవలందించి పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు రావడంలో వెంకటేష్ కృషిని ఎస్పీ మాధవరెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. అభినందించారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందజేశారు. మెమోంటో బహూకరించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించండి

అమరావతిలో పలువురు మంత్రులను కలిసిన ఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి,

విశాలాంధ్ర-పుట్టపర్తి: నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పలువురు మంత్రులను కోరారు. అమరావతిలోని సచివాలయంలో ఉన్న పలువురు మంత్రులతో శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు నూతనంగా ఎన్నికైన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లె సిందూర రెడ్డిని కొత్తగా ఎన్నికైన స్పీకర్ అయ్యన్న అభినందించారు. భవిష్యత్తులో మరేన్నో ఉన్నత పదవులు పొందాలని సిందూరను స్పీకర్ ఆశీర్వదించారు. అలాగే రాష్ట్ర ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, చేనేత, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్, ఎన్ఆర్ఐ సెర్ప్, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలతో పాటు పలువురు మంత్రులను వారు మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని పలువురు మంత్రులను కోరారు. అలాగే మొట్ట మొదటి సారిగా అసెంబ్లీ లో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అనంతపురం ఉమ్మడి జిల్లాకు చెందిన పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్ , సవితమ్మ ను పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కలసి వారికి శుభాకాంక్షలు తెలియజేసీ వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆమెతో పాటు మాజీ మంత్రి వెంట అన్నారు. అదే విధంగా అనంత ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి జిల్లాను అభివృద్ధి బాటలో పయనించేలా ప్రత్యేక చొరవ చూపాలని వారిని కోరారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేదని, నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం వాటికి నిధులు అందజేసి వసతుల కల్పనకు చొరవ చూపాలని కోరారు. దశలవారీగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందజేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని పలువురు మంత్రులు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

కొత్తగా అసెంబ్లీలో అడుగు పెట్టడం నాకు మరుపురాని ఘట్టం: పల్లె సింధూర రెడ్డిలి..అతి చిన్న వయసులో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం , నియోజకవర్గ చరిత్రలో ఒక తొలి మహిళగా రాష్ట్రానికి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తాను అసెంబ్లీలో అడుగు పెట్టడం జీవితంలో మరుపురాని ఘట్టం గా నిలుస్తుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. ఇది తనకు చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. తాను కేరళలో అమృత యూనివర్సిటీలో విద్యాభ్యాసం కొనసాగించి గోల్డ్ మెడల్ సాధించా నని తెలిపారు. అంతేకాకుండా ఒక రాజకీయ నేపథ్యం కలిగిన నాయకుడు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి కోడలుగా అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఒక పేరుగాంచిన పివికేకే ఇంజనీరింగ్, బాలాజీ, సప్తగిరి, వివేకానంద ,శ్రీకృష్ణదేవ రాయల అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాలల చైర్మన్ కొనసాగుతున్న భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డికి అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటూ ఈ కలశాలలకు ట్రెజరర్‌గా కొనసాగుతున్నానని తెలిపారు. ప్రస్తుతం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఎన్నికైనందున ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని చిరకాలం గుర్తుపెట్టుకుంటానని ,మా కుటుంబం ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటుందని వెల్లడించారు. అలాగే నాకు స్వయంగా మామగారైనప్పటికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తనకు జీవితాంతం తండ్రితో సమానంగానే భావిస్తాను అని ఉద్వేగ భరితంగా మాట్లాడారు

విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించాలి ....

మాజీ ఎమ్మెల్సీ గుండుమల

విశాలాంధ్ర-గుడిబండ: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గుడిబండ మండల కేంద్రంలో నూతనంగా వర్ష సైనిక్ పాఠశాలను మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గుడిబండ మండలం విద్యార్థులకు నాణ్యమైన విద్యను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు కరస్పాండెంట్ శ్రీనివాస్, డైరెక్టర్ ఇమ్రాన్ చూపుతున్న చొరవను అభినందించారు. అనంతరం బైరేపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామస్తుల ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలారం గ్రామంలో అధిక వర్షాల కారణంగా ప్రధాన రహదారిలో కూలిపోయిన కల్వర్టును పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మంజునాథ్, జడ్పీటీసీలు భూతరాజు, స్వారక్క నరసింహ మూర్తి, లాయర్ శివ కుమార్, దుర్గేష్, లక్ష్మీనరసప్ప, తిమ్మలాపురం భీమరాజు,మాజీ ఎంపీటీసీలు, క్రిష్టప్ప, భోజరాజు, కొంకల్లు రామాంజనేయులు, వెంకట రమణ, మాన్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు...

విశాలాంధ్ర-హిందూపురం : బీజేపీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్‌యాదవ్‌ను శనివారం విజయ వాడలోని వారి స్వగృహంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మేడం వరప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్‌కుమార్, కిసాన్ మోర్చ జోనల్ ఇంచార్జీ చంద్రశేఖర్, పట్టణ మాజీ అధ్యక్షులు వి.శంకర్‌లు కలిసి వారిని శాలువాలతో సత్కరించారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని అసౌకర్యాల గురించో, సిబ్బంది కొరత తదితర సమస్యలు వివరించి వాటి పరిష్కారం కోరగా, సానుకూలంగా ఆయనస్పందించి త్వరలో హిందూపురం పర్యటన కు వచ్చి తగినవిధంగా స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని చెప్పారు.

మానసిక, శారీరక, దృఢత్వం కోసం యోగా

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మండలం దిలి పంచాయితీలో సీడిపివో అనురాధ ఆదేశాల మేరకు యోగా దినోత్సవం నిర్వహించారు. సూపర్వైజర్ రజిత మాట్లాడుతూ మానసిక శారీరక దృఢత్వం కోసం యోగా మన రోజువారీ దినచర్యలో భాగంగా ఏర్పరుచుకోవాలని తెలిపారు. 21వ తేదిన ప్రతి అంగన్వాడీలో యోగా దినోత్సవం జరిపారు.ఈరోజు సెక్టార్ కేంద్రంలో బూదిలి, పాలసముద్రం అంగన్వాడీ కార్యకర్తలకు తాను ఆన్లైన్లో శిక్షణ తీసుకున్న యోగా సనాలను నేర్పుతూ వాటి వల్ల ప్రయోజనాలను వివరించారు. వజ్రాసనం భుజంగాసనం, అర్ధభుజంగా సనం, నౌకాసనం, ఉత్కుఅవిపవనకాసనం, పశ్చి మోత్తనాసనం బటర్ ఫ్లై గురించి వివరిం చారు. అలాగే కంటిచూపు మెరుగుపరుచుకోవడం కోసం చేసే యోగాసనం గురించి క్షుణ్ణంగా వివరిం చారు.కార్యక్రమంలో లక్ష్మి,పద్మ, విజయలక్ష్మి, భార్గవి, దశాభయమ్మ, నంజమ్మ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే సత్తి కుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖ పత్రిక 10 విభాధ్యక్షులు చేపట్టడంతో దంపెట్ల పంచాయతీలోని ఉప్పర్లపల్లి పాఠశాలలో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు పలకలు ఎన్నులు తదితర విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ విద్యాసామగ్రిని హెడ్మాస్టర్ మస్తాన్వలి, గాయత్రి, మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర ఆధ్వర్యంలో దాతలుగా నారాయణస్వామి, నాగభూషణం, కుళ్లాయప్ప, నాగేష్, సుబ్బయ్య, బాసికొండ రమణ, దాతలుగా వ్యవహరించడం జరిగిందని తెలిపారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించండి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని అన్ని వార్డులలో ఆదివారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ 71వ జయంతి వేడుకలు పార్టీ కార్యాలయంతో పాటు అన్ని వార్డులలో ఘనంగా నిర్వహించాలని బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, ఓబులేష్ జింక చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి వార్డులోనూ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలను ఉంచి, ఆయన త్యాగాన్ని స్మరించుకుందామని తెలిపారు.

విద్యార్థిని అదృశ్యం ...

విశాలాంధ్ర, గోరంట్ల : గోరంట్ల ఎమ్మార్సీ ఆవరణలోని ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని కీర్తన(9) అదృశ్యమైనట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు, గోరంట ఒకటో వార్డు ఆంజనేయస్వామి కాలనీలోని హనుమంతప్ప కుమార్తె కీర్తన అవ్వ శకుంతల వద్ద ఉంటూ చదువుకుంటుంది. 19వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో ఇంటి నుండి ఆడుకోవడానికి వెళ్లి ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో అవ్వ శకుంతల గాలించింది, శనివారం ఫిర్యాదు చేయడంతో సిఐ సుబ్బరాయుడు కేసు దర్యాప్తు చేపట్టారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 23, జూన్ 2024

కీటక జనిత వ్యాధులపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ: మలేరియా మాసోత్సవాల్లో భాగంగా కిటక జనిత వ్యాధులపై ఉరవకొండ మండలం నేరమెట్ల, రాయంపల్లి, మోపిడి, చిన్న ముష్టురు గ్రామాలలో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శనివారం అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగ రంగయ్య మరియు ఆరోగ్య విద్యా బోధకుడు ఎస్ఎండి షఫీ వైద్య సిబ్బందితో కలిసి ఆ గ్రామాలను సందర్శించి కీటక జనిత వ్యాధులైన డెంగు మలేరియా గురించి అవగాహన కలిగించారు. దోమ కాటు వల్ల డెంగ్యూ మలేరియా చికెన్ గున్యాలాంటి వ్యాధులు వస్తాయని తెలిపారు దోమలు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతాయని కావున అనవసర నీటి నిల్వలు ఉండకుండా చూడాలని

అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

,నీటి ని నిల్వ ఉంచిన పాత్రలపై మూతలు వాడాలని సూచించారు. దోమ పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా దోమలు కుట్టకుండా కాపాడుకోవచ్చు నని వివరించారు. దోమతెరలు వాడడం మాస్క్ టో కాయిల్స్ వాడడం సాయంత్రం వేపాకు పొగ వేయడం లాంటివి చేయాలన్నారు. చలి పెట్టడం జ్వరం రావడం చెమటలు పట్టి జ్వరం వదలడం మలేరియా జ్వర లక్షణాలు అని ఇలాంటి లక్షణాలు ఉన్న వారు సమీపంలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. అలాగే డెంగ్యూ,,జ్వరం లక్షణాలు కూడా వారికి వివరించారు అనంతరం కిటక జనిత వ్యాధుల పట్ల అవగాహన కోసం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ శేఖర్, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, సిబ్బంది భగవాన్ దాస్, సలీమా, లలిత, ఆశాలు పాల్గొన్నారు.

నారాలోకేష్ ఐటీ శాఖలకు వన్నెతెస్తారు...

-ధర్మవరం టిడిపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-రాప్తాడు .. మంత్రి నారా లోకేష్ కు కేటాయించిన విద్య.. ఐటీ.. ఎలక్ట్రానిక్స్.. ఆర్టీజీ శాఖలకు వన్నె తెచ్చే విధంగా ఆయన పని చేస్తారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ని కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో లోకేష్ కు సన్మానం చేసేందుకు పరిటాల శ్రీరామ్ శాలువా కప్పేందుకు ప్రయత్నించగా.. లోకేష్ తిరిగి పరిటాల శ్రీరామ్ కే శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. రెండు నియోజకవర్గాల్లో మంచి మెజార్టీ రావడంపై లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో నారా లోకేష్ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు.. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కీలకమైన విద్య ఐటీ శాఖలు నారా లోకేష్ కు అప్పగించడం శుభ పరిణామం అన్నారు. ఆయన విద్య, ఐటీ శాఖలో కీలక మార్పులు తీసుకొస్తారని.. కచ్చితంగా యువత భవిష్యత్తు మార్చే విధంగా అడుగులు వేస్తారని అన్నారు. మరోవైపు పార్టీని కూడా సమర్థవంతంగా

ఐటీ శాఖ మంత్రి లోకోష్‌తో పరిటాల శ్రీరాం..

ముందుకు తీసుకెళ్తారని... పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి లోకేష్ ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని శ్రీరామ్ అన్నారు....

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి..: ఎంఈఓ

విశాలాంధ్ర-అగళి : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నేను బడికి పోతాం కార్యక్రమం పై విద్యార్థులచే పురవిధులగుండా ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని పూలపల్లి, హనుమనపల్లి గ్రామాల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలను బడికి చేర్పించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య,కాంతరాజు, ఉపాధ్యాయులు అంజినప్ప, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన చదువును బోధించాలి...

ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్

విశాలాంధ్ర-ధర్మవరం : విద్యార్థులకు నాణ్యమైన చదువును బోధించాలని మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని శాంతినగర్, సుందరయ్యనగర్, కొత్తపేటలోని పలు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో 90 రోజుల విద్యాప్రదేశ్ ప్రణాళిక భాగంగా పిల్లలకు ఆటపాటల ద్వారా చదువు నైపుణ్యాలను ఎలా మెరుగుపరచాలని ఈ కార్యక్రమంలో వారికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే రాయుట, చదువుట, అర్థం చేసుకొనుట లాంటి అంశాలపై ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి తరగతి గదిలో ఆయా విషయాలు విద్యార్థుల యొక్క స్థాయిని బట్టి ఏ గ్రూపు, బి గ్రూప్,సి గ్రూప్ గా విభజించి, వారికి అనుకూలమైన పద్ధతిలో చదువును బోధించినప్పుడే చక్కటి ఫలితం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా సమయపాలన పాటించుట క్రమశిక్షణతో అందరూ విద్యార్థులు నిలిగేలాగా తగిన చర్యలు ప్రతి ఉపాధ్యాయుడు తీసుకోవాలని తెలిపారు. చదువు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. తల్లిదండ్రుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఎప్పటికప్పుడు చదువు విషయంలో ముందస్తుగా రాణించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి చదువుకోవాలన్న ఆకాంక్ష, పట్టుదల ఉండే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఫీల్డ్ ఇన్చార్జిలు చంద్రమోహన్, వెంకటేష్ నాయక్, అరుంధతి, స్కూల్ హెచ్ఎంలు షర్ఫుద్దీన్, సంజీవయ్య, హసీం పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహాల పాత లబ్ధిదారుల వివరాలు సేకరించండి..

మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య

విశాలాంధ్ర-యాడికి: గత టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారుల వివరాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సేకరించాలని మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో యాడికి మండలంలో 900 కు పైగా ఎన్టీఆర్ గృహాలు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగినది. వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వకుండా

పెండింగ్ పెట్టడంతో మరలా ఇప్పుడు మన టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఏ దశలో ఉన్నాయో పరిశీలించి నివేదిక ఇవ్వవలసినది గా అధికారుల ను ఆదేశించడం జరిగిందన్నారు.

ఉరవకొండలోని ఎడిషన్ పాఠశాలను సీజ్ చేయాలి

- అనుమతులు లేకుండా నిర్వహణ
- మండల విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ వినతి

మండల విద్యాధికారి రమాదేవికి వినతిపత్రాన్ని ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో రికగ్నైజేషన్ లేనటువంటిది ఎడిసన్ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని కోరుతూ శనివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్ రషీద్ మండల విద్యాధికారి రమాదేవికి వినతిపత్రాన్ని అందజేశారు. విద్యార్థి సంఘం నాయకుడు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు యొక్క నిర్లక్ష్యం వల్ల అనుమతులు లేకుండానే పాఠశాలలు నడుస్తున్నాయని అలాగే ఎడిషన్ పాఠశాలకు సంబంధించి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన బస్సు కూడా ఫిట్నెస్ లేదని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించాలని అనుమతులు లేని పాఠశాలను సీజ్ చేయాలని బస్సుల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా కూడా పరిశీలించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నాయకులు సురేష్ సాయి, మారుతి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-అగళి : బీజేపీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర వైద్య, విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను శనివారం విజయవాడలోని అయన నివాసంలో బీజేపీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్, బీజేపీ జిల్లా కార్యదర్శి మేడం వరప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు వి.శంకర్ లు కలసి శాలువాలతో సత్కరించారు. మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాల లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, 100 పడకల నూతన నిర్మాణం పనులు వేగవంతానికి కృషి చేయాలని కోరగా ఆయన సాను కూలంగా స్పందించారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గోరంట్ల: ఆదివారం 23వ తేదీ పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు చేనేత శాఖా మంత్రి సవితమ్మ మొట్ట మొదటిసారిగా నియోజకవర్గానికి రానున్న సందర్భంగా కర్ణాటక సరిహద్దు టోల్ గేట్ మీదుగా కోడికొండ చెక్ పోస్ట్ పాలసముద్రం మీదగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జనసేన మండల కన్వీనర్ సంతోష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, చిలమత్తూరు వెంకటేష్, వెంకటాచలం, బోయ లక్ష్మినారాయణ, హరికృష్ణ, వీర మహిళ కావేరి, లక్ష్మీనరసు, కే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

ఈనెల 24న ప్రజా సమస్యల పరిష్కార వేదిక...

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 24వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ టి.సీతారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల సమస్యలను ప్రజలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం ఈ పరిష్కార వేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజా సమస్యల వినతులను ఆన్లైన్లో నమోదు చేయడానికి ఫిర్యాదుదారులు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లను తీసుకుని వెళ్లాలన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ స్టేషనరీ పంపిణీ...

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని గాంధీకట్ట సమీపంలో ఉన్న సరస్వతీ శిశు మందిరం స్కూల్ విద్యార్థులకు శనివారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కేసిజిఎఫ్ ఫ్యామిలీ సహకారంతో దాదాపు 60 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ స్టేషనరీ పంపిణీ చేశారు. అలాగే అంధులకు ఐదు మందికి బ్లైండ్ స్టిక్స్, ట్రాఫిక్ పోలీస్ వారికి ఫ్లోరోసెంట్ జాకెట్స్, మాస్కులు, గురు మూర్తి అనే చిన్న వ్యాపారికి తోపుడు బండి పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ అచ్యుత నాగేంద్ర గుప్త చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వినాయకం రామకృష్ణ ప్రసాద్ ట్రెజరర్ జొన్నగడ్డ సాయి తరుణ్ ఇంటర్నేషనల్ సీనియర్ ప్రెసిడెంట్ భూమా సూర్యనారా యణ వాసవి క్లబ్ అడ్వైజర్ వంకదార పెద్ద మద్ది లేటయ్యా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శివకుమార్ ఎస్సీఎల్ వెంకట సుబ్బయ్య, కుప్పం సత్యనారాయణ, సుబ్బ రామయ్య, చంద్రశేఖర్, శ్యాంప్రసాద్, కుమార్, సంతోష్, నాగార్జున, చంద్రశేఖర్, నాగభూషణం, సుబ్బరత్నమయ్య, వెంకటరత్నం, చంద్రమౌళి, శివకుమార్ పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు సర్వే..

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని మావి మర్దనపల్లి గ్రామ సమీపంలోని బడి బయట పిల్లల గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గౌస్ భాషా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెంకటరమణ, గ్రామం నందు ఇంటింటికి తిరిగి బడి బయట పిల్లల వివరాలను సేకరించారు. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలు ఎవరు చదువు మధ్యలో ఆపివేయడం చేయరాదని అన్నారు. రాష్ట్ర, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నేను బడికిపోతా కార్యక్రమంలో భాగంగా ఈ సర్వే నిర్వహించడం జరుగుతున్నదని వారు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కనీస విద్యార్హత సాధించాలని, ఎవరు బాల కార్మికులు గా తయారు కావద్దని తెలియజేశారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలను రూపొందిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల వెంకటప్ప, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్‌కు అభినందనలు తెలిపిన

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

విశాలాంధ్ర-ఉరవకొండ : కేంద్ర బడ్జెట్ 2024 -25 సన్నాహక సమావేశాలకు శనివారం ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర నూతన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశారు. వీరిద్దరూ కూడా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

పావని పాలిట

కాలయముడు తండ్రే..

- పావని కూడా నాకు పుట్టలేదనిపిస్తుంది,,,
- నా భార్య అఫిపత్యాన్ని సహించలేకపోయా,,,
- పోలీస్ విచారణలో పావని తండ్రి గణేష్ ...

విశాలాంధ్ర-శింగనమల : నార్పల మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఆరేళ్ల పసిపాప పావనీని హత్య చేసి, నార్పల బస్టాండ్ సమీపంలోని బావిలో పడేవేసిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది, ఏకంగా ఎస్పీ గౌతమి శాలి మండల కేంద్రమైన నార్పలకు వచ్చి దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించారు, పసిపాప పావనిని హత్య చేసింది ఆ అమ్మాయి తండ్రి గణేష్ గా పోలీస్ విచారణలో వెల్లడైంది. దీంతో గణేష్ ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అనేక విషయాలు వెలుగు చూశాయి,చిన్నారి పావని తనకు పుట్టలేదని, తన భార్య వివాహేతర సంబంధంతో ఈ చిన్నారికి జన్మనిచ్చినట్లు గణేష్ అనుమానం వ్యక్తం చేశాడు. రోజురోజుకు అనుమానం పెను భూతమై ముక్కుపచ్చలారని పసిపాప పావనిని హత్య చేసినట్లు తెలుస్తోంది.. తన భార్యకు ఇతరులతో వివాహేతర సంబంధం ఉందని గణేష్ పోలీస్ విచారణ లో తెలిపాడు. అదిగాక స్కూల్లో చేర్పించే దగ్గర నుండి, ప్రతి విషయంలోనూ తన భార్య పెత్తనాన్ని సహించలేకపోయానని, గణేష్ వివరించాడని, ఇతనిపై హత్యా యత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేజీబీవీల్లో మౌలిక వసతులు కల్పించాలి : ఆర్డీఓ రాణి సుస్మిత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం డివిజన్ లోని కెజిబివి పాఠశాలల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించా లని ఆర్డీఓ రాణి సుస్మిత ఆదేశించారు. శనివారం కళ్యాణదుర్గం మండల కేంద్రంలోని కేజీబీవీ వసతి గృహాన్ని ఆర్డీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహం లో మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వాటర్ ట్యాప్ లు, కాంపౌండ్ వాల్ మొదలైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని సంభందిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్లోని స్టోర్ రూమ్, కిచెన్ సెక్షన్, గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్, కళ్యాణదుర్గం, ఎంపిడిఓ, హాస్టల్ వార్డన్ పాల్గొన్నారు.

మనసును కుదట పరిచేదే సంగీతం...

విశాలంధ్ర-ధర్మవరం : నా మనసును కుదట పరిచే అమ్మజోల పాట వంటిదే సంగీతం అని సంగీత గాయకురాలు పొల మడ సత్యదీవ అన్నారు. శనివారం పపంచ సంగీత దినోత్సవం ప్రాధాన్యత, సంగీతంలోని పలు విషయాలను సంగీత కళాకారులకు వివరించారు. చతుర్వేదంలోని మూడవదైన సామవేదంలోని ఒక భాగమే సంగీతమని అంటారని తెలిపారు. గీతం అనగా పాడుట సంగీతము అనగా శృతిలయలతో మంచిగా పాడుట అని అర్థం అన్నారు. ప్రతి మనిషికి ఉల్లాసము, ఉత్తేజములతో మనసును ఆహ్లాదపరుస్తూ తన్మయ తత్వాన్ని ఇచ్చే సరిగమపదనిసలను తాను ఎంతో మందికి సంగీత శిక్షణను ఆన్లైన్ ద్వారా ఇస్తూ, రచయిత్రిగా, వీణ వాదినిగా, డాక్టర్ నంది అవార్డు, ఆధ్యాత్మిక రత్న, నేషనల్ సేవారత్న, శ్రీ వాసవి సేవా రత్న అను పురస్కారములను అవార్డులను పొందినట్లు తెలిపారు. రాష్ట్రంలోని జిల్లావ్యాప్తంగా పలు దేవాలయాలను సంగీత కచేరీలు, వాటి ప్రాధాన్యత వివరించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు, తమ పిల్లలకు సంగీతమును నేర్పుతూ భారతీయ సంస్కృతి కళలను విస్తరింప చేయాలని తెలిపారు.

పెన్నహోబిలంలో వైభవంగా 'నెల పూజోత్సవం'

భారీగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో 'నెల పూజోత్సవం' శనివారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి బ్రహ్మోత్సవాలు పూర్తి అయి నెలరోజులైన సందర్భంగా నెల పూజోత్సవం నిర్వహించడం ఆచారంగా వస్తోంది. అందులో భాగంగా శనివారం తెల్లవారుజాము నుంచే స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు, అభిషేకాలను అర్చకులు నిర్వహించారు.వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అత్యంత ఇష్టమైన ఆకుపూజ, దాసంగాలు వంటి పూజలు నిర్వహించి భక్తులు తమ

మొక్కులు తీర్చుకున్నారు.ఈ నెల పూజోత్సవానికి అనంతపురం జిల్లా వాసులే కాకుండా కర్నాటక నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయకుమార్, అర్చకులు ద్వారాకనాథ్, మయూరం బాలాజీ, చందుస్వామి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.